# ప్రయాణపుటిది

ఇదంతా చదవగా చదవగా చదువరి ఏమన్నా అనుకోవచ్చు. ఇది నిజంగా జరిగిందనీ యనుకోవచ్చు, జరుగలేదనీ యనుకోవచ్చు. అటువంటి ఫాక్టు అండ్ ఫిక్షన్ మిక్స్చర్ ! ప్రత్యక్ష పురాణం !

నేత్రానందరావు పాతికేళ్ళ యువకఘుహాళయుడు. కొత్తగా న్యాయవాదివృత్తి అవలంభిస్తూ జిల్లాలోవున్న క్రిమినల్ కోర్టులకు తరుచు కమానుమీద వెడుతూండేవాడు. ఎడ్వొకేట్ ! తెల్లని బాండులూ నల్లనిగౌనూ చర్మపు పెట్టెలో పెట్టుకొని పెట్టె చేతపట్టుకొని స్టీములాంచీ ఎక్కాడు. రెడ్డిపోలవరాన్నివున్న ఏజెన్సీ కోర్టు ఆతగాని నాటి గమ్యస్థానం.

లోపలి నిజం సాక్షి ఏలా మొహం చిమ్మేలా చెప్పాలో అలా తనలోనున్న సరుకు అందఱకూ తెలియాలని ఆ లాయర్ వూహ ! అంచేత హెడ్‌లోని లా అంతా లెటర్ హెడ్ ద్వారా క్లయింట్లకు తెలియపరుస్తూండడం చాలక అనగా—ఎమ్. ఎల్. అని—వాళ్ళచేత మోయించే పెట్టెమీద "గౌనుకేసు" అని చిత్రింపించు కున్నాడు.

ఆ స్టీమ్ లాంచిమీదనే ఓ యువతీరత్నం, పేరు, సక్రందనమ్మ ఎక్స్‌కర్షన్ బయల్దేరుతూ ఆతడెక్కిన మరో కాస్సేపటికి ఆమె ఎక్కింది. ఆమెతోనూ ఓ చర్మపు పెట్టెవుంది. ఆ పెట్టె మీదకూడా లాయర్ పెట్టి మీదలాంటి సమాచారంగానే "గౌనుకేసు" అని వ్రాయబడివుంది. కాని ఈమె పెట్టిమీద ఈలా వ్రాయబడివుండడానికి కారణం వేఱు. ఆడవాళ్ళవద్దనున్న చర్మపు పెట్టెల్ని స్యూట్‌కేస్ లనడం ఎంతమాత్రం సరియైన

లింగ నిర్వచనం గాదనీ వాటిని గౌనుకేసులనాలని, స్యూట్ మగవాడు వేసేదని, గౌను ఆడది వేసేదని, సమాలోచించుకొని తనతోవుండే చర్మపు పెట్టెమీద ఇతరులు తన్నెంతమాత్రం మగాడని అనుకోకుండా "గౌనుకేసు" అని వ్రాయించుకుంది.

లాంచి దిగడంలో ఇద్దరి పెట్టెలూ ఒకరిదొకరికి తారుమారైనాయి. అయినప్పటికిన్నీ రెండింటిమీదా గౌనుకేసు అనే వ్రాయబడివుండడంచేత ఎవరి పేటెంటు వారివద్దనే ఉన్నట్టు టిక్‌టాక్‌గా దిగి చక్కాపోయినారు.

సంక్రందనమ్మ ఎక్స్‌కర్షన్‌కు బయలుదేఱిన యువతీ రత్నం కాబట్టి తిన్నగా పరిసర ప్రాంతాన్ని వున్న ఓ చిట్టడవిలో ప్రవేశించింది. అడవిమధ్యను ఓ చెరువు చూచుకుంది. చెరువు గట్టుమీద కూర్చుంది. చెరువు అంతటా నీళ్ళూ నీడా కలిసిపోయి యుంది. చెరువుచుట్టూ చెట్లూ తీగెలూ అలుముకుపోయి పువ్వులు పూసి కాయలుగాసి ముచ్చటగావున్నాయి. చెర్లోకి చెట్లనీడతో పాటు ఆమె నీడ కూడా పడుతూంది.

తన నీడ నీళ్ళల్లో చూచుకొంటూ అలా, తనతోనున్న చర్మపు పెట్టె మీట నొక్కి అందులోంచి ఏదో పరధ్యానంగా తీసికోబోయింది. ఏదో చేతికి కొత్తగా తగిలింది. పెట్టెకేసి చూచింది. పెట్టెలో నల్లని గౌను! తెల్లని బాండులు! అది లాయరుగౌనని, అవి ఎడ్వొకేట్ బాండులని ఆమెకు తెలియదు.

పెట్టెమీద పేరు చూచింది. గౌనుకేసు అని వుంది. తన పెట్టెమీద తప్ప మరోపెట్టెమీద అలాంటి పేరు వుండడానికి వీల్లేదని అనుకుంది. అది తన పెట్టేనని నిర్ధారించుకుంది. అయితే తన పెట్టెలోకి అలాంటి గౌనూ అలాంటి బాండులూ

ఎలా వచ్చివుంటాయి తాను పెట్టినవికావే? తాను కుట్టించుకున్నవి కావే? ఇలా వితర్కించుకో దొడగింది. అంతా బలే మ్యాజిక్‌గా వుంది. అడవిలో కొండవాళ్లగాని కోయవాళ్ళగాని తనమీదే మన్నా మత్తుమందు జల్లారేమోనని తలపోసికుంది. తానెవర్నీ ఎదురైంది లేదే ఎల్లా జల్లివుంటారు యని అనుకొంది. అదేదో మ్యాజిక్కే నిజంగా మ్యాజిక్కే అని తలపోసికుంటూ తొడుక్కుంటే ఎలావుంటుందో యని లాయర్‌గౌను నిలువునా వేసుకుంది. వేసికుంటూ నీళ్ళ నీడలో తనందం చూచుకోసాగింది. "ఓహో" అనుకుంటూ తెల్లని బాండ్సు తీసింది. ఎక్కడ అవి కట్టుకోడం? అది వెంటనే ఆమెకు పెద్ద ప్రాబ్లెమ్ అయిపోయింది. అవి ఆడవాళ్ళకు అమిరేవి కావేమో ఆ పెట్టె తనది కాదేమోయని మళ్ళీ వోమారు పెట్టిమీది పేరు గమనించింది. పెట్టిమీద "గౌనుకేసు" అనే వుంది. ఆ బాండు మంగళ సూత్రాలు గుచ్చి పట్టుకున్నట్టు పట్టుకుంది మొట్టమొదట్లో. మంగళసూత్రాలు అయితే కొంచమైనా పసుపు రాయబడివుండదా? ఇంత శుద్ధ సీమ సుద్ధలా తెల్లగా వుండిపోతాయా కావు—అని నడుముకు అన్వించుకు చూచుకుంది. నడుముచుట్టుకూ తాడు అందిందికాదు. కానైతే నడుం ఆమెది సన్నని నడుమే అయినప్పటికీ ఎంత సన్నని నడుమైనా పీకెకంటె సన్నంగా వుంటుందా?

ఆలోచించి ఆలోచించి, నాలుగుసార్లు చెర్లో ఈదే నాలుగు చేపల్తో సంప్రతించి, ఆరుసార్లు తల్లో చెదర తిరిగే తలపుల్ని మంత్రించి, ఆఖరుకు పదకొండోసారి ఆ తెల్లని బాండుల్ని మల్లెమొగ్గలసరంగా సిగకు చుట్టుకుంది. సిగనుండి మూపుల మీద కాదేలాగు ఇటూ అటూ చూచుకుంది యతివొయ్యారంగా!

ఆ సమయాన్ని సంక్రందనమ్మ అందం ఇనుమడించిందని చెప్పక తప్పడంలేదు నా కలానికి; పాఠకుల మతానికి ఎలావున్నా!

అంతట్లో ఆమె సమీపంలోకి పోలీసు ఇన్సపెక్టర్ జరీ జిట్టల తలపాగా, పటకాలోంచి వ్రేలాడే కత్తీ, ఆయనా, తయారై "ఆలా రావచ్చునండి!" యని అడిగాడు. ఆమె స్త్రీకి సహజమైన మధుర భాషణంగా "ఉండండి! కాస్సేపు! మ్యాజిక్కులో వున్నాను" అంది. ఇన్సపెక్టర్ "మీరు మ్యాజిక్కులో లేరు. మేజస్ట్రేట్ కోర్టులో ముద్దాయీగా నిలబడ్డ దగ్గ ప్రూఫ్‌తో దొరికారు. అలాగ్గానే ఆ దిరీసుతోనే నాతో కూడా తమరు దయచేయాలి. స్త్రీలు గదా యని మర్యాదపూర్వకంగా మనవి చేస్తూ వున్నాను. ఇదే పని పురుషులు చేసివుంటే ఈపాటికి మీద చెయ్యివేసి ఎర్రెస్టు యని అరదండాలు తగిలించి వుందును. దయచెయ్యండి! మీమీదవున్న దుస్తులు సాయంగా మెజెస్ట్రేటుగారు చిత్తగిస్తే వేరేసాక్ష్యం సాధనం అనవసరం దయచెయ్యండి! బాగున్నారు! దయచెయ్యండి!" అన్నాడు.

సంక్రందనమ్మ నిర్ఘాంతపోయి చూస్తూవుంది తనయొక్క వినోద ప్రయాణ ప్రాంతపు పదిదెసలూ! "అలా మజీ జాగు సెయ్యడానికి వీల్లేదు. దొంగ రెడ్ హెండెడ్‌గా దొరికినప్పుడు అసలే ఆలస్యం పనికిరాదు. తక్షణం రికార్డులో కెక్కాలి ఎలా వున్న దాలా! వస్తారా? రారా? రాకపోతే మీ ఫోటో తీసి కొంటూ, జవాన్లకొఅకు ఈలవేసి పకడ్‌బందీ చేయిస్తాను." అంటూ తన జేబులోంచి మిరియాల బుడుతడ్ కెమేరా పైకి తీసేడు.

సంక్రందనమ్మ కేమీ పాలుపోవడంలేదు. ఆ పోలీసు ఇన్సపెక్టరు చర్య మఱీ మ్యాజిక్కుగావుంది ఆమెకు.

"మీరిక్కడకు ఏలా వచ్చారు? ఎందుకు వచ్చారు?" అంది, సంక్రందమ్మ కొంచెం ధైర్యం తెచ్చుకుని ఇన్సపెక్టరుతో. ఇన్సపెక్టర్—"తప్పెక్కడుంటే అక్కడకు మేం గద్దల్లా వ్రాలి తీరతాం. ఎందుకని మమ్మల్ని అడగడానికి ఎవ్వరికీ హక్కు లేదు. దయచేయాలి, నాతో తక్షణం తమరు దయచేయాలి! తమపేరు?" "నాపేరు సంక్రందనమ్మ కావలిస్తే పేరు వ్రాసుకు వెళ్ళిపోండి." "అలా పనికిరాదు. తమరిమీద ఎరెస్టు!" అని చేయి వేయబోయినాడు ఇన్స్పెక్టర్. "అః! అః" అని ఆమె తొలగిపోయింది కాని లేకుంటే కార్యరూపంగాకూడా ఎరెస్టు జరిగివుండేది. కార్యరూపంగా ఎరెస్టు జరిగివుంటే మఱి రిమాండు.

నేత్రానందరావు ఆ విషమావస్థకు సరిగ్గా రంగస్థలమెక్కి "ఇన్స్పెక్టర్‌సాబ్! ఆమె నేమీ అనబోక! ఆమె నేమీ చేయబోక!" యని కూకేశాడు. ఇన్స్పెక్టర్ "మిస్టర్! కేసు పెట్టడమే మీ పనిగాని కేసు తీసివెయ్యడం మీ పనిగాదు. పొరబాటున స్ట్యాట్‌కేసులు మారవచ్చు. కాని మీ దిరాసు ఆమె ధరించడం పొసగదుగా! మెన్సురియా లేకుంటే? మనస్సాకాకుంటే! చూడండి ఏలా ధరించుకువున్నారో మీ లాయర్ గౌను ఆమె! మీ బాండుతో ఏలా ముస్తాబైవున్నాదో!"

నేత్రానందరావు సంక్రందనమ్మకేసి చూస్తూ "ఏమండీ! ఆడవారైయుండీ యిట్లాంటి పనిచేశారు" యని అడిగేడు తన చేతిలోనున్న చర్మపు పెట్టె ఉంచుకుంటూ; సంక్రందనమ్మ

ఆ చేతి మూపులో ఆ చర్మపు పెట్టెమీద "గౌనుకేసు" యని వ్రాయబడి వుండడం గమనించింది.

వెంటనే ఎలుగెత్తింది. "లోకంలో నాదొక్కటే పేటెంటు అనుకొన్నాను. రెండు గౌనుకేసు లున్నాయా? లోకంలో రెండున్నాయి?" అంటూ. ఇన్‌స్పెక్టరు రెండు గౌనుకేసులూ ఒకదగ్గఱకు తీసి, కొలిచి, మూతలెత్తి, చాయలు గీటురాచినట్టు విమర్శించి, "గరుగూ, నునుపూ, మెరుగూ, తళుకూ" అన్నీ తూచా తప్పకుండా సరిపోతూంటే ఆ రెండు పెట్టెల్ని కేటా యించలేక ఆమెకు క్షమార్పణ చెప్పి ఆమె మోమున నిర్దోషిత్వం కంటూ నిష్క్రమించేడు.

నేత్రానందరావు Women are always distinguished! ఆడవాళ్లెప్పుడూ జగత్తునకెరుకే. మీరుకూడా గౌనుకేసులని వ్రాసుకోవడం ఎందుకు?" అన్నాడు ఆమెతో. సక్రందనమ్మ "ఎక్స్‌కర్షన్ ఎక్సైట్‌మెంట్! ప్రయాణపుటిది!" అని జవాబుచెప్పింది.

.... .... .... .... ....

## విజయమెవరిది

బండిగూడుకంటె ఎత్తుగా లేని—గొప్పదికాని ఒకానొక గుడిసె. ఆ గుడిసె ముంగిటి అపర కల్పవృక్షంలా లేచిపోయిన ఒకానొక తాళసాలం.

లోని పడుచుకు గుండె కుదుపుకూడా లేనంత నిశ్శబ్దం గుడిసెలో—ఈవల ఏటంబాంబు లూరికే పడుతూవున్నంత విప్లవ సూచనగా తభీతభీమని తాళఫల పతనం.